@netifocusnews @focustv www.netifocusnews.com
TS-18-0006625
నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
ఎడిటర్: యం.తరుణ్ | తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రజల కోసం మా ఈ నేటి ఫోకస్ న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రిక | శుక్రవారం 21, మార్చి 2025 | పేజీలు: 04



# 30 మంది మావోయిస్టుల ఎన్‌కౌంటర్

(వివరాలు 2లో..)

# హైదరాబాద్‌లో మే 7నుండి మిస్ వరల్డ్ పోటీలు

- మిస్ వరల్డ్ పోటీలతో తెలంగాణకు ప్రపంచ దృష్టి
- మిస్ వరల్డ్ పోటీలు మహిళా సాధికారతకు ప్రతీక
- తెలంగాణలో గ్లోబల్ బ్రాండ్ బిల్డింగ్..
- మే 7 నుండి మే 31 వరకు 72వ మిస్ వరల్డ్ పోటీలు
- తెలంగాణ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-మార్చి 20:

హైదరాబాద్ మిస్ వరల్డ్ 2025 పోటీలకు ఆతిథ్యమిచ్చేందుకు సిద్ధమవుతోంది. మే 7 నుండి 31వ తేదీ వరకు జరగనున్న ఈ అంతర్జాతీయ అందాల పోటీల్లో సుమారు 140 దేశాలకు చెందిన అందాల భామలు పాల్గొనబోతున్నారు. తెలంగాణను అంతర్జాతీయంగా గుర్తింపును తెచ్చే ఈ వేదిక, రాష్ట్ర పర్యాటక రంగాన్ని మరింత అభివృద్ధి చేయనుంది. ఈ పోటీల సందర్భంగా, మిస్ వరల్డ్ పోటీల్లో పాల్గొనే అందాల భామలు మే నెలలో తెలంగాణలోని పలు పర్యాటక ప్రాంతాలను సందర్శించనున్నారు. తెలంగాణ సంస్కృతి, (మిగతా 2లో..)



# అప్పు పుట్టట్లేదు..

- అడ్డగోలుగా సంపాదించిన డబ్బుతో సర్కారుపై దుష్ప్రచారం • 11% వడ్డీకి అప్పు తెస్తే నేను దాన్ని 5 శాతానికి మార్చించా • నోటిఫికేషన్లు ఇచ్చి.. కేసులు వేసి భర్తీ చేయకుండా ఆపేశారు • బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై సీఎం రేవంత్ ధ్వజం • టెంపర్‌మెంట్ విషయంలో తగ్గేదే లేదని స్పష్టీకరణ • 588 మందికి కారుణ్య.. 334 మందికి కొలువు పత్రాలు • 10 ఏళ్ల పాలనలో చేయలేని పనులు మా 10 నెలల్లో పూర్తి • రోజుకు 18 గంటలు పని చేస్తుంటే నాకు పట్టు రాలేదట: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి






హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-మార్చి 20:

పంచాయతీ రాజ్ అండ్ రూరల్ డెవలప్మెంట్ విభాగంలో వివిధ ఉద్యోగాల కోసం ఎన్నాళ్లుగానో ఎదురుచూస్తున్న 922 మంది అభ్యర్థులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియామక పత్రాలను అందజేశారు. రవీంద్ర భారతిలో ఘనంగా నిర్వహించిన "కొలువుల పండుగ" కార్యక్రమానికి ముఖ్యమంత్రి ముఖ్య అతిథిగా హాజరై, అభ్యర్థులకు నియామక పత్రాలను స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా "బిల్డ్ నౌ" పోర్టల్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. గ్రామీణ అభివృద్ధిలో పారదర్శకతను పెంపొందించేందుకు, పాలనలో వేగాన్ని తీసుకురావడమే దీని ఉద్దేశమని ఆయన తెలిపారు. అభ్యర్థులు తమ ఉద్యోగ నియామక పత్రాల కోసం దశాబ్ద కాలంగా ఎదురుచూశారని సీఎం పేర్కొన్నారు. "ఉద్యోగ బాధ్యత అనిర్వచనీయమైన ఆనందాన్ని ఇస్తుంది. నేను జడ్పీటీసీగా ఎన్నికైనప్పుడు పొందిన ఆనందం, ముఖ్యమంత్రిగా అయ్యినప్పటికంటే ఎక్కువ. ఉద్యోగం అనేది ఒక కుటుంబాన్ని మాత్రమే కాదు, సమాజాన్ని కూడా సమర్థంగా నిర్మించగలదు" అని ఆయన హర్షం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం 2015 నుంచి కారుణ్య నియామకాలను నిలిపివేసిందని ఆరోపించిన సీఎం, "కారుణ్య నియామకాలు మీ హక్కు. అవి మీరు పొందాల్సినవే. నియామక ప్రక్రియను క్రమం తప్పకుండా నిర్వహించడం ప్రభుత్వ బాధ్యత" అని స్పష్టం చేశారు.

గత పాలనలో నోటిఫికేషన్లు ఇచ్చినా, వాటిని కోర్టు కేసుల ఊతంతో నిలిపివేసినట్లు ఆరోపించారు. "పది సంవత్సరాలు మీరు, మీ కుటుంబమే పంచభక్ష పరమాన్నం తిన్నారు. నిరుద్యోగుల ఆకాంక్షలను పట్టించుకోలేదు. కానీ మా ప్రభుత్వం మిమ్మల్ని నిరీక్షణలో ఉంచకుండా కేవలం పది నెలల్లోనే నియామక ప్రక్రియను పూర్తి చేసింది" అని ముఖ్యమంత్రి ధ్వజమెత్తారు. ప్రత్యేక రాష్ట్రం వచ్చాక పెద్ద సంఖ్యలో ఉద్యోగ అవకాశాలు వస్తాయని (మిగతా 2లో..)



# అధికారం పోయినా అభిమానం పోలే..

- విషప్రచారంతోనే బిఆర్ఎస్ అధికారం కోల్పోయింది.. అభివృద్ధి పనుల ముందు విషప్రచారమే గెలిచింది • నీళ్ల మంత్రి.. నల్లగొండలోనే ఉంటూ చుక్కనీరు తేలేకపోవడం సిగ్గుచేటు • శూన్యం నుంచి సునామీ సృష్టించి తెలంగాణ సాధించిన మహా నాయకుడు కేసీఆర్ • ఎంఐఎంపై చర్యలు తీసుకునే దమ్ము కాంగ్రెస్‌కి ఉందా..? • ప్రజల పక్షాన కొట్లాడుతున్న కార్యకర్తలు వీరులు • వచ్చే ఏడాది నుంచి పాదయాత్ర • సూర్యాపేట సభలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యలు



సూర్యాపేట, (నేటి ఫోకస్‌న్యూస్)-మార్చి 20:

ఓ సింగర్ చెప్పినట్లుగా...అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఓటమికి అసూయ, ద్వేషం, ఆశ కారణమైనట్లు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. ఈ మూడింటి వల్లే బీఆర్ఎస్ పార్టీ అనుకున్నన్ని సీట్లు సాధించలేకపోయిందని ఆ సింగర్ చెప్పారని కేటీఆర్ తెలిపారు. సూర్యాపేటలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ సభలో కేటీ-ఆర్ పాల్గొని ప్రసంగించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మెడికల్ కాలేజీలు, దామరచర్ల విద్యుత్ ప్లాంట్, యాదాద్రి ఆలయంతో పాటు- ఎన్నో ప్రాజెక్టులు నిర్మించాం కదా.. ఎందుకు ఓడిపోయామని ఓ సింగర్‌తో అంటే.. ఆయన ఇలా సమాధానం చెప్పారు. అసూయ అంటే అధికార పార్టీలోకి రాగానే ఎమ్మెల్యేలు కొత్త కారు, కొత్త ఇల్లు కట్టుకున్నాడని ప్రచారం చేశారు. ఇది వరకు అంగి లేకుండా తిరిగినట్టు- ఇవాళ కొంత మంది నాయకులు కొత్త అంగి వేసుకున్నట్టు అసూయ పడ్డారు. మరో వైపు ద్వేషం..ఈ రాష్ట్రాన్ని కుటుంబం కోసం తెచ్చినట్టు.. దొర పాలన అని ప్రజల్లో ద్వేషం నిండే విధంగా అగ్ర నాయకత్వంపై ప్రచారం చేశారు. ఇక ఆశ.. కేసీఆర్ 10వేలు ఇస్తుండు.. నేను 15 వేలు వేస్తా.. ఇద్దరికీ పెన్షన్లు ఇస్తా అని ఆశ పెట్టిండు. ఎతుల వెంకట్ రెడ్డి, కోతుల ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆశలు పెట్టి మోసం చేశారు. కాంగ్రెసోడు, బీజేపోడు అభివృద్ధి గురించి మాట్లాడలేదు. మెడికల్ కాలేజీ, (మిగతా 2లో..)

# హరీశ్‌రావుపై ఎఫ్ఐఆర్ రద్దు



- ఫోన్ ట్యాపింగ్ కేసు ముగిసింది
- హైకోర్టు తీర్పు హరీశ్‌రావు పక్షమే
- బీఆర్ఎస్ నేత హరీశ్‌రావుకు న్యాయ విజయం

2



# ఉగాది నుంచి సన్న బియ్యం

- ఉచిత బస్సు ప్రయాణానికి రూ.5,450 కోట్లు
- బీఆర్ఎస్ అప్పుల భారం.. కానీ హామీలు తప్పకుండా నెరవేరుస్తాం
- రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

2

# నేటి నుంచి టెన్త్ పరీక్షలు

- ఉదయం 9.30 నుంచి ప్రారంభం • 5 నిముషాల గ్రేస్ పీరియడ్ ప్రకటన • పక్కాగా ఏర్పాట్లు చేసిన విద్యాశాఖ



2



# అధికారం పోయినా.. అభిమానం పోలేదు

(మొదటి పేజీ తరువాయి..)

ఎస్పీ ఆఫీసు గురించి మాట్లాడలేదు. కొత్త మండలాలు, కొత్త గ్రామ పంచాయతీల గురించి చెప్పలేదు. అసూయ, ద్వేషం, ఆశ నింపి ఓడగొట్టారని కేటీఆర్ గుర్తు చేశారు. కేసీఆర్ హయాంలో భూముల ధరలు పెరిగాయి. దాంతో అందరి సంపద పెరిగింది. టీఆర్ఎస్ సంపద పెరగొద్దు.. కానీ కాంగ్రెస్, బీజేపీ సంపద పెరగాలట. కేసీఆర్ దొర అని యూట్యూబ్‌లో పనికిమాలిన చెత్త మాట్లాడి తిట్టని తిట్లు- తిట్టి విషప్రచారం చేసి అధికారం లోకి వచ్చిండు. ఇవాళ అదే యూట్యూబ్ వాళ్లను గుడ్డలుడదీసి కొడుతాడట. ఆయన కాడికి వస్తే అన్ని గుర్తుకు వస్తున్నాయి. ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిండు రేవంత్ రెడ్డి అని కేటీఆర్ ధ్వజమెత్తారు. తెలుగువారి ఆత్మ గౌరవాన్ని దేశానికి చాటింది మొదట ఎన్టీఆర్.. ఆ తరువాత కేసీఆర్ అని తెలిపారు. గులాబీ జెండా లేకపోతే తెలంగాణ రాష్ట్రమే లేదు అని పేర్కొన్నారు. ప్రతిపక్ష పార్టీగా కూడా సమర్థవంతంగా నిలబడింది.. విజయవంతంగా ఉద్యమం, సమర్థవంతమైన పాలన అందించింది బీఆర్ఎస్ పార్టీ.. తమ పాలన తెలంగాణ రాష్ట్రానికి అవసరం.. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఓటమి తరువాత బీఆర్ఎస్ పని అయిపోయిందని మాట్లాడుతున్నారని కేటీఆర్ అన్నారు. అయితే, బీఆర్ఎస్ పార్టీకి పోయింది అధికారమే.. ప్రజల అభిమానం కాదు అని కేటీ-ఆర్ అన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు తెలంగాణకు ఏనాటికైనా శత్రువే.. బీజేపీ నేతలు సీఎం రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా మాట్లాడరు.. కిషన్ రెడ్డి, బండి సంజయ్ రేవంత్ పై ఈగ వాలకుండా కాపాడుతున్నారని ఆయన ఆరోపించారు. బండెనక బండి కట్టి.. ఏప్రిల్ 27న వరంగల్ సభకు ప్రజలు కదిలి రావాలి.. అసెంబ్లీ లో జగదీష్ రెడ్డి మంట్లడిందాంట్లో తప్పులేదు.. స్పీకర్ కు కులం ఆపాదించడం దురదృష్టకరం.. గడ్డం ప్రసాద్ స్పీకర్ కావాలని బీఆర్ఎస్ పోటీ కూడా పెట్టలేదు.. అసెంబ్లీని గాంధీభవన్ తో పోల్చిన ఎంఐఎంపై చర్యలు తీసుకునే దమ్ము కాంగ్రెస్‌కు లేదు అని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నేను, జగదీశ్ రెడ్డి పదేండ్లు మంత్రిగా పని చేశాం. ఇక్కడున్న వారిలో చాలా మంది ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, జిల్లా పరిషత్ చైర్మన్లు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, సర్పంచ్‌లు.. ఇలా రకరకాల పదవులు వచ్చాయి. ఇవాళ బీఆర్ఎస్ పార్టీ కొట్లాడుతున్నది మన కోసం కాదు.. ప్రజల కోసం. టీ-ఆర్ఎస్ పుట్టు-క చరిత్రలో అనివార్య పరిస్థితిలో వచ్చింది. ఇవాళ కూడా బీఆర్ఎస్ అధికారం కోరుకోవడం.. తెలంగాణకు



చారిత్రక అవసరం. కర్కశ కాంగ్రెస్ పాలన పీడ వదిలించుకోవాలంటే గులాబీ జెండాతోని అయితదని ప్రజలు గుర్తించారని కేటీ-ఆర్ పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయాం. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఒక్క సూర్యాపేట గెలిచింది. పార్లమెంట్‌లో ఓడిపోయాం. చాలా మంది అన్నారు అయిపోయింది వీళ్ల పని అని. పార్టీ మూతపడుతది అని మాట్లాడారు. ఒక ఫినిక్స్ పక్షిలాగా ఆకాశాన్ని అందుకునే విధంగా అద్భుతంగా తన పోరాట పటిమతో ముందుకు సాగుతదో.. అదే విధంగా ఇవాళ కదం తొక్కి అటు- కాంగ్రెస్‌కు, ఇటు- బీజేపీకి కాళరాత్రులు చూపెడుతున్న మీ అందరికి శిరస్సు వంచి నమస్కారం చేస్తున్నాం. మేం ఒక్క నిరసనకు పిలుపునిస్తే కేసులు పెట్టినా భయపడకుండా పోరాడుతున్న మీ అందరికీ హృదయపూర్వకంగా మనస్కారం చేస్తున్నా. మీరు గొప్ప పోరాటం చేస్తున్నారు అని కేటీఆర్ ప్రశంసల వర్షం కురిపించారు. సమావేశంలో జగదీశ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చిరంజీవికి యూకె పార్లమెంట్ సన్మానం

- లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ పుస్కారం అందచేత
- చిరుకు తమ్ముడిగా పుట్టినందుకు గర్విస్తున్నా
- అన్నయ్యకు అభినందనలు తెలిపిని పవన్ కళ్యాణ్



హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-మార్చి 20:

టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి మరో ఘనతను తన ఖాతాలో వేసుకున్నారు. యునైటెడ్ కింగ్‌డమ్ (యూకే) పార్లమెంట్ ప్రాంగణంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయనకు జీవితకాల సాఫల్య పురస్కారం అందజేయడం విశేషంగా నిలిచింది. బ్రిడ్జ్ ఇండియా సంస్థ చిరంజీవి సినీ ప్రస్థానాన్ని, మానవతా సేవలను గుర్తిస్తూ ఈ పురస్కారాన్ని ప్రదానం చేసింది. ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమానికి యూకే పార్లమెంటు సభ్యులు, మంత్రులు, సహాయ మంత్రులు, దౌత్యవేత్తలు హాజరయ్యారు. చిరంజీవి సినీ ప్రస్థానం, సేవా కార్యక్రమాలు, భారతీయ చలనచిత్ర రంగానికి ఆయన అందించిన సేవల గురించి పలువురు ప్రశంసించారు. ఈ అరుదైన గౌరవాన్ని అందుకున్న చిరంజీవి, తన ఆనందాన్ని అభిమానులతో పంచుకున్నారు. "ఇంతమంది ప్రముఖుల సమక్షంలో ఈ గౌరవం పొందడం నా హృదయాన్ని కృతజ్ఞతతో నింపేసింది. నా గురించి వారు చెప్పిన మాటలు నాకు గర్వంగా, ఆనందంగా అనిపించాయి," అంటూ చిరంజీవి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. "బ్రిడ్జ్ ఇండియా అందించిన జీవితకాల సాఫల్య పురస్కారం నన్ను ఎంతగానో ఉల్లాసపరిచింది. నా అభిమానులు, సినీ కుటుంబం, స్నేహితులు, శ్రేయోభిలాషులు, నా మానవతా కార్యక్రమాల్లో భాగస్వాములైన ప్రతి ఒక్కరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు. ఈ గౌరవం నా ప్రయాణాన్ని మరింత ఉత్సాహంగా కొనసాగించేందుకు ప్రేరేపిస్తోంది" అని ఆయన పేర్కొన్నారు. తనకు లభించిన గౌరవాన్ని అభిమానులతో పంచుకుంటూ చిరంజీవి యూకే పార్లమెంట్‌లో జరిగిన సన్మానం తాలూకు ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేశారు. ఈ ఫోటోలు క్షణాల్లో వైరల్ అయ్యాయి. చిరంజీవికి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. సినిమా రంగంలో ఎనలేని కృషి, రక్తదానం లాంటి మానవతా కార్యక్రమాలకు చిరంజీవి పెట్టింది పేరు. ఇప్పుడు అంతర్జాతీయ స్థాయిలో తన కృషికి గౌరవం దక్కడం ఆయన అభిమానులకు ఆనందకరంగా మారింది. తన సినీ జీవితాన్ని పక్కన పెట్టి, సేవా కార్యక్రమాలకు పెద్దపీట వేసిన చిరంజీవి, ఎన్నో ప్రాజెక్టులు చేపట్టి వేలాదిమందికి మద్దతునందించారు. చిరంజీవి బ్లడ్ బ్యాంక్, ఐ బ్యాంక్, అనేక సేవా కార్యక్రమాలు ఆయన మానవతా దృక్పథానికి నిదర్శనం. యూకే పార్లమెంట్‌లో మెగాస్టార్ చిరంజీవికి లభించిన ఈ ఘనత భారతీయ సినీ ప్రపంచానికి గర్వకారణంగా నిలిచింది.

# అప్పు పుట్టట్లేదు..

(మొదటి పేజీ తరువాయి..)

ప్రజలు ఆశించారని, కానీ గత ప్రభుత్వ హయాంలో నిరుద్యోగులకు న్యాయం జరగలేదని సీఎం విమర్శించారు. "10 ఏళ్లలో ఎందుకు నియామకాలు జరిపించలేకపో యారు? మీరు చేయలేని వాటిని మేము 10 నెల ల్లో చేసి చూపించాం" అని రేవంత్ రెడ్డి వ్యాఖ్యా నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన నియా మక ప్రక్రియలు అన్నీ న్యాయబద్ధంగా జరగలేద ని విమర్శించిన సీఎం, "మీ కుటుంబ సభ్యులను ప్రజలు తిరస్కరించగా, వారికి ఆరు నెలల్లోనే వేరే పదవులను కేసీఆర్ కట్టబెట్టారు. కానీ ప్రజల కు ప్రాధాన్యత ఇచ్చిన ప్రభుత్వం మాది" అని స్పష్టం చేశారు. పల్లెల అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, త్వరలో మరిన్ని నియామక ప్రక్రియలు చేపడతామని సీఎం హామీ ఇచ్చారు. "ఇది కేవలం ప్రారంభం మాత్రమే. గ్రామీణ అభివృద్ధికి, యువత భవిష్యత్తుకు మేము పూర్తి న్యాయం చేస్తాం" అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు మంత్రులు, ప్రజా ప్రతినిధులు, ఎంపికైన అభ్యర్థులు పాల్గొన్నారు. నియామక పత్రాలు అందుకున్న అభ్యర్థుల ఆనందోత్సాహం అపారం.

# ఉగాది నుంచి సన్న బియ్యం

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-మార్చి 20:

పెనుబల్లి మండలంలో పర్యటించిన తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కీలక ప్రకటన చేశారు. ఉగాది నుంచి ఆడబిడ్డలకు ఇచ్చిన మాట ప్రకారం సన్న బియ్యం పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. రామచంద్రపురంలో ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన చేసిన మంత్రి, సీసీ రోడ్లు, డ్రైన్ల నిర్మాణ పనులకు పునాది వేశారు. పలు ప్రైవేట్ కార్యక్రమాల్లోనూ పాల్గొన్న మంత్రి, ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవ సభలో ప్రసంగించారు. ప్రజల ఆశీస్సులతో అధికారంలోకి వచ్చిన ఇందిరమ్మ ప్రభుత్వం 15 నెలలు పూర్తి చేసుకుందని మంత్రి పేర్కొన్నారు. ఈ కాలంలోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం హామీని నెరవేర్చామని, ఇందుకోసం ప్రభుత్వం ఇప్పటికే 5,450 కోట్లు ఆర్టీసీకి చెల్లించిందని వివరించారు. రైతుల కోసం 20,676 కోట్ల రుణమాఫీ చేశారు. అలాగే, సన్న వడ్లకు క్వింటాకు 500 బోనస్ అందిస్తున్నామని తెలిపారు. రైతుబంధు పథకం కొనసాగిస్తూనే, నిరుద్యోగులకూ ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. తాజాగా "రాజీవ్ యువ వికాస్" పేరిట కొత్త పథకం ప్రారంభించామని, దీని ద్వారా ప్రతి నియోజకవర్గంలో 4,000 మందికి పైగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా రాబోయే నాలుగేళ్లలో 20 లక్షల ఇళ్లు నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు మంత్రి వెల్లడించారు.

# బండి సంజయ్‌కు హైకోర్టులో భారీ ఊరట

- జిహెచ్ఎంసి ఎన్నికల కేసు కొట్టివేత

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-మార్చి 20:

కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కు హైకోర్టులో భారీ ఊరట లభించింది. గత జీహెచ్ఎంసీ ఎన్నికల ప్రచార సమయంలో మత విద్వేషాలు రెచ్చగొట్టేలా ప్రసంగించారనే ఆరోపణలపై సికింద్రాబాద్ మార్కెట్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో ఆయనపై ఛార్జ్‌షీట్ కూడా దాఖలైంది. అయితే, తగిన ఆధారాల్లేవన్న కారణంతో హైకోర్టు ఈ కేసును కొట్టివేసింది. జీహెచ్ఎంసీ ఎన్నికల సందర్భంగా బీజేపీ నాయకుడు బండి సంజయ్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మత విద్వేషాలను రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేశారని కొందరు వ్యక్తులు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదుతో స్పందించిన సికింద్రాబాద్ మార్కెట్ పోలీసులు ఆయనపై కేసు నమోదు చేసి, విచారణ అనంతరం ఛార్జ్‌షీట్ కూడా దాఖలు చేశారు. బండి సంజయ్‌పై నమోదైన కేసు హైకోర్టులో విచారణకు వచ్చింది. ఈ సందర్భంగా బండి సంజయ్ తరఫున న్యాయవాది కోర్టులో వాదనలు వినిపించారు.

# నేటి నుంచి తెలంగాణలో టెన్త్ పరీక్షలు..

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-మార్చి 20:

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పదో తరగతి పబ్లిక్ పరీక్షలు శుక్రవారం మార్చి 21నుంచి ప్రారంభంకానున్నాయి. మార్చి 21న ప్రారంభమై ఏప్రిల్ 4 వరకు ఈ పరీక్షలు జరుగుతాయి. ఇప్పటికే అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఇంటర్మీడియట్ పరీక్షల మాదిరి పదో తరగతి పరీక్షలకు కూడా ఐదు నిమిషాలు గ్రేస్-టైం ఇస్తున్నట్లు- విద్యాశాఖ ప్రకటించింది. అంటే ఉదయం 9:30 గంటలకు పరీక్ష ప్రారంభంకానుండగా.. 9:35 వరకు ఆలస్యంగా వచ్చే విద్యార్థులను అనుమతిస్తామని, ఆ తర్వాత వచ్చే విద్యార్థులను మాత్రం ఎట్టి పరిస్థితుల్లో అనుమతించబోమని ప్రభుత్వ పరీక్షల విభాగం డైరెక్టర్ కృష్ణారావు తెలిపారు. ఇప్పటికే హాల్‌టికెట్లు విడుదల చేశామని, విద్యార్థులు వెబ్‌సైట్ నుంచి నేరుగా డౌన్‌లోడ్ చేసుకోవచ్చని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 2,650 సెంటర్లను ఏర్పాటు- చేశారు. మొత్తం 5, 09,403 మంది విద్యార్థులు ఈ ఏడాది పదో తరగతి పరీక్షలు రాయబోతున్నట్టు- తెలిపారు. కాంపోజిట్ పేపర్లకు పరీక్షరాసేవారికి మాత్రం ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:50 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తామరి తెలిపారు. ఈ ఏడాది తొలిసారిగా పదో తరగతి విద్యార్థులకు 24 పేజీల బుక్‌లెట్‌ను ఇస్తున్నారు. విద్యార్థులు ఆ బుక్‌లెట్‌లోని పేజీల్లోనే ఆన్సర్లు రాయాల్సి ఉంటుంది. అడిషనల్ కావాలంటే కూడా ఇస్తారు. పేపర్లు లీకేజీని అరికట్టేందుకు ప్రశ్నపత్రాలపై మొదటి సారిగా క్యూఆర్ కోడ్‌ను ముద్రిస్తున్నారు. అలాగే తొలిసారిగా ఒక్కో పేపర్‌పై ఒక యూనిక్ నంబర్‌ను సైతం ముద్రిస్తున్నారు. ఈ యూనిక్ నంబర్ ప్రశ్నపత్రంలోని అన్ని పేజీలపై ఉంటుంది. ఇక సైన్స్‌లో భౌతికశాస్త్రం, జీవశాస్త్రం పేపర్లకు పరీక్షలను వేర్వేరుగా రెండు రోజుల్లో నిర్వహిస్తారు. ఈ రెండు పరీక్షలను ఉదయం 9:30 నుంచి 11 గంటల వరకే పరీక్ష జరుగుతుంది. గణితం పరీక్ష రోజున గ్రాఫ్ పేపర్ విడిగా ఇస్తారు. సీఎస్‌డీవో గదుల్లో సీసీ కెమెరాల నిఘాలోనే ప్రశ్నపత్రాల బండిట్స్ తెరుస్తారు. పరీక్షలకు సంబంధించి ఏమైనా సమస్యలు, సందేహాలుంటే 040-23230942 అనే ఫోన్ నంబరుకు ఫోన్ చేసి చెప్పాలని, అందుకు ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్ కూడా ఏర్పాటు చేశామని అన్నారు.

# ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్

- 30 మంది నక్సల్స్ మృతి

రాయ్‌పూర్, (నేటి ఫోకస్‌న్యూస్)-మార్చి 20:

ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులకు చావుదెబ్బ తగిలింది. శుక్రవారం మధ్యాహ్నం ఒంటి గంట నుంచి ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్ కొనసాగుతోంది. ఇప్పటి వరకు భద్రతా బలగాలు, మావోయిస్టులకు మధ్య జరిగిన ఈ ఎన్‌కౌంటర్‌లో 30 మంది నక్సలైట్లు మృతి చెందినట్లు అధికారులు తెలిపారు. ఛత్తీస్‌గఢ్‌లోని దంతెవాడ-నారాయణ్‌పుర్ సరిహద్దులో ఎన్‌కౌంటర్ జరిగింది. దంతెవాడ, నారాయణ్‌పుర్ పోలీసుల సంయుక్తంగా సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఘటనా స్థలం నుంచి మృతి చెందిన 30 మంది మావోయిస్టుల మృత దేహాలతోపాటు, భారీ సంఖ్యలో ఆటోమేటిక్ ఆయుధాలు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు, మావోయిస్టులకు మధ్య కాల్పులు ఇంకా కొనసాగుతున్నాయి. మృతుల సంఖ్య కూడా పెరిగే అవకాశం ఉందని పోలీసు అధికారులు పేర్కొన్నారు. ఒకే రోజు 30 మంది మావోయిస్టులు మృతి చెందటం మావోయిస్టులు పార్టీకి అతి పెద్ద ఎదురు దెబ్బ. ఈ ఏడాది ఇది ఐదో పెద్ద ఎన్ కౌంటర్ కావటం గమనార్హం. గడిచిన 10 నెలల వ్యవధిలో జరిగిన వరుస ఎన్‌కౌంటర్లలో 225 మంది మావోయిస్టులు మృతి చెందారు. ఈ వరుస ఎన్‌కౌంటర్లతో మావోయిస్టు పార్టీ ఉక్కిరిబిక్కిరి అవుతోంది. తాజా ఎన్‌కౌంటర్ నేపథ్యంలో కేంద్ర మావోయిస్టు పార్టీ అత్యవసరంగా సమావేశమైనట్లు సమాచారం. ఎన్‌కౌంటర్ తీరుపై కేంద్ర పార్టీ నేతలు ఆరా తీస్తున్నట్లు తెలుస్తోంది.

# హరీశ్‌రావుపై ఎఫ్ఐఆర్ రద్దు

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-మార్చి 20:

బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావుకు హైకోర్టు ఊరట కల్పించింది. ఫోన్ ట్యాపింగ్ కేసులో పంజాగుట్ట పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ను రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం కొట్టివేసింది. రియల్ ఎస్టేట్ వ్యాపారి చక్రధర్‌గౌడ్ ఫిర్యాదు మేరకు నమోదైన ఈ కేసును రద్దు చేయాలని హరీశ్‌రావు హైకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. ఈ పిటిషన్‌పై వాదనలు పూర్తయ్యాక, న్యాయస్థానం తాజాగా తీర్పును వెలువరించింది. హరీశ్‌రావు తరఫున సీనియర్ న్యాయవాది దామ శేషాద్రినాయుడు, న్యాయవాది ఆర్ చంద్రశేఖర్‌రెడ్డి వాదనలు వినిపించారు. చక్రధర్‌గౌడ్ తరఫున ప్రభుత్వం వకాల్తా తీసుకున్నట్లు తమ వాదనలో ప్రస్తావించారు. కేసు దర్యాప్తు అధికారి విచారణ పేరుతో నిందితులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని, కావాల్సిన విధంగా వాంగ్మూలాలు రికార్డు చేసి హరీశ్‌రావును ఇరికించే ప్రయత్నం చేశారని ఆరోపించారు. చక్రధర్‌గౌడ్‌పై లైంగికదాడి సహా 11 కేసులు పెండింగ్‌లో ఉన్నాయని, అవి కోర్టుల విచారణలో ఉండగా ప్రభుత్వమే వాటిని తప్పుడు కేసులుగా పేర్కొనడం విచిత్రమని హరీశ్‌రావు తరఫు న్యాయవాదులు వాదించారు. ప్రాసిక్యూషన్ వ్యవహారంలో అంతర్ద్వందం స్పష్టంగా కనిపిస్తోందని తెలిపారు. చక్రధర్‌గౌడ్ తన ఎన్నికల అఫిడవిట్లలో ఆర్థిక సంపద లేదని ప్రకటించారని, కానీ అనంతరం ట్రస్ట్ పేరుతో నిధులు పంపిణీ చేసిన విషయాన్ని ఆదాయపు పన్ను శాఖ దర్యాప్తు చేయాలని కోర్టును కోరారు. ఇదంతా రాజకీయ కక్ష సాధింపు చర్యల భాగమేనని హరీశ్‌రావు న్యాయవాదులు స్పష్టం చేశారు. ఇరు వర్గాల వాదనలు పూర్తయ్యాక, న్యాయమూర్తి జస్టిస్ లక్ష్మణ్ పిటిషన్‌పై తుది తీర్పునిచ్చారు. హరీశ్‌రావుపై నమోదైన ఫోన్ ట్యాపింగ్ ఎఫ్ఐఆర్‌ను కొట్టివేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఇదే కేసులో రెండో నిందితుడు, రిటైర్డ్ పోలీస్ అధికారి రాధాకిషన్‌రావు పిటిషన్‌పై విచారణ శుక్రవారానికి వాయిదా వేసినట్లు కోర్టు ప్రకటించింది.

# కార్యకర్త నుంచి సీఎం వరకు ఎదిగారు!

- రేవంత్‌తో పోలిక కూడా కష్టమే
- తండ్రి చాటు కొడుకు అనే విషయం మర్చిపోవద్దు
- మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్):

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఆయన రాజకీయ అనుభవాన్ని ప్రశ్నిస్తూ, కేటీఆర్ తన ముందు చిన్న పిల్లవాడని, రాజకీ యాల్లో అసలు ఓనమాలు కూడా తెలియ వని ఎద్దేవా చేశారు. కేవలం కేసీఆర్ కొడు కుగా జన్మించడం తప్ప, కేటీఆర్‌కు ఎలాం టి అర్హతలు లేవని కోమటిరెడ్డి ధ్వజ మెత్తారు. "తండ్రి చాటు కొడుకు అనే విషయం మర్చిపోవద్దు" అంటూ ఆయన వ్యాఖ్యానించడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. కేటీఆర్, రేవంత్ రెడ్డి మధ్య పోలిక పెట్టడం సరికాదని, ఇద్దరూ భిన్న వ్యక్తిత్వాలు కలిగిన నేతలని ఆయన పేర్కొన్నారు. "రేవంత్ రెడ్డి రైతు బిడ్డ. సాధారణ కార్య కర్తగా పార్టీలో చేరి, అంచెలంచెలుగా ఎదిగి సీఎం స్థాయికి చేరు కున్నారు. అలాంటి రేవంత్‌తో కేటీఆర్‌ను పోల్చడం కూడా కష్టమే" అని వ్యాఖ్యానించారు.

### కేటీఆర్ ఎదురు ధాటిగా స్పందన

ఇదిలా ఉండగా, సూర్యాపేటలో పర్యటించిన కేటీఆర్, కోమటిరెడ్డి వ్యాఖ్యలను కుండబద్దలు కొట్టారు. బీఆర్ఎస్ పార్టీ సిల్వర్ జూబ్లీ ఉత్సవాల ఏర్పాట్లపై పార్టీ నేతలు, కార్యకర్తలతో సమీక్ష నిర్వహించిన ఆయన, కాంగ్రెస్ ప్రభుత్వం పై తీవ్ర విమర్శలు చేశారు. "రేవంత్ రెడ్డి ఓ జాక్‌పాట్ సీఎం. ఢిల్లీలో కాంగ్రెస్ అధిష్ఠానానికి మూటలు మోసి పదవులు కాపాడుకోవడమే ఆయన పని" అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుత ప్రభుత్వ పాలనపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి ఉందని, బీఆర్ఎస్ తిరిగి బలంగా ఎదిగి ప్రజలకు సేవ చేయబోతుందన్నారు.

# మే 7నుండి మిస్ వరల్డ్-2025 పోటీలు

(మొదటి పేజీ తరువాయి..)

వారసత్వ సంపద, అభివృద్ధిని వీరు ప్రపంచానికి తెలియజేయనున్నారు. మిస్ వరల్డ్ పోటీలపై మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. మిస్ వరల్డ్ పోటీని హైదరాబాద్‌లో నిర్వహించడం గర్వంగా ఉందన్నారు. ఈక్రమంలో బేగంపేట్ టూరిజం ప్లాజాలో గురువారం మిస్ వరల్డ్ పోటీలకు చెందిన ప్రీ ఈవెంట్ ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణా రావు, టీ-జీటీడీసీ చైర్మన్ పటేల్ రమేశ్ రెడ్డి, టూరిజం సెక్రటరీ స్మితా సబర్వాల్, మిస్ వరల్డ్ లిమిటెడ్ సీఈఓ జూలియా మోర్లీ, 2024 ప్రపంచ సుందరి క్రిస్టినా పిజ్కోవా, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మీడియాతో మాట్లాడారు. హైదరాబాద్‌లో జరిగే మిస్ వరల్డ్ పోటీలకు 140 దేశాల నుంచి అందాల భామలు వస్తారని తెలిపారు. ఇది మహిళా సాధికారతకు అద్దం పట్టే సంబరాలు అని, ప్రపంచ దేశాల నుంచి రాబోయే అతిథులకు తెలంగాణ సంస్కృతిని పరిచయం చేసేందుకు ఇదొక గొప్ప అవకాశం అని ఆయన వ్యాఖ్యానించారు. హైదరాబాద్ ఇప్పటికే ధనిక నగరాల్లో ఒకటిగా పేరు తెచ్చుకుంది, ఈ పోటీలతో అంతర్జాతీయంగా మరింత గుర్తింపు పెరుగుతుందని అన్నారు. తెలంగాణ కొత్త రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత ప్రపంచ వేదికపై తక్కువగా ప్రాచుర్యం పొందింది. కానీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజన్‌తో మిస్ వరల్డ్ 2025 పోటీలను హైదరాబాద్‌లో నిర్వహించేందుకు అవకాశం లభించింది. ఇది రాష్ట్రం యొక్క బ్రాండ్ ఇమేజ్‌ను పెంచేందుకు సహాయపడనుంది. కొంతమంది ఈ ఈవెంట్‌ను రాజకీయ కోణంలో చూస్తున్నా, ఇలాంటి అంతర్జాతీయ వేడుకలు రాష్ట్ర ఆదాయాన్ని పెంచేందుకు, తెలంగాణ సంపదను ప్రపంచానికి పరిచయం చేయడానికి ఉపయోగపడతాయని మంత్రి స్పష్టం చేశారు. ఈ పోటీల్లో పాల్గొనే వారితో పాటు వేలాది మంది దేశ విదేశాలకు చెందిన వారు తెలంగాణకు వస్తారని అన్నారు. ఈ వేదిక వల్ల నిరంతరంగా పర్యాటక రంగానికి సంబంధించి రాబడి పెరుగుతుందని తెలిపారు. ప్రపంచ పర్యాటకులను ఆకర్షించగలమని అన్నారు. మిస్ వరల్డ్ పోటీలకు రూ.54 కోట్లు పెట్టు-బడి పెట్టామని చెప్పారు. అందులో సగమే ప్రభుత్వం కేటాయిస్తుందని..మరో సగం ప్రమోటర్ల నుంచి సేకరిస్తామని స్పష్టం చేశారు. ఇది చరిత్రాత్మక కార్యక్రమమని.. సంస్కృతి, సంప్రదాయాలకు తెలంగాణ నెలవు అని వ్యాఖ్యానించారు. మహిళల అంతః సౌందర్యాన్ని సెలబ్రేట్ చేయడం మిస్ వరల్డ్ పోటీ-ల ఉద్దేశమని అన్నారు. సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర గొప్పదని మంత్రి జూపల్లి కృష్ణారావు చెప్పారు. తెలంగాణలో మహిళలకు అన్ని రంగాల్లో ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. ప్రపంచానికి తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, ఆహారం, పర్యాటక అందాలను తెలియజేసేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడుతాయని చెప్పుకొచ్చారు. సౌత్ కొరియా స్క్విడ్ గేమ్, బీటీ-ఎస్ బ్యాండ్ లాంటివి దేశ ఎకానమీకి ఎంతో ఉ



# బిఆర్ఎస్ ప్రభుత్వంలో వ్యవస్థలను ధ్వంసం చేశారు





### -నిర్వాసితులకు న్యాయం చేసే బాధ్యత నాదే
### -ప్రభుత్వ పథకాలన్ని ప్రజలందరికీ చేరేలాగా చర్యలు తీసుకోవాలి
### -గ్రామ కార్యదర్శి, ఎంపిడిఓపై ఎమ్మెల్యే ఆగ్రహం

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వ్యవస్థలను ధ్వంసం చేశారని ఎమ్మెల్యే మేఘారెడ్డి మండిపడ్డారు. ఏదుల రిజర్వాయర్ నిర్మాణంలో భూములు, ఇండ్లు కోల్పోయిన కొంకలపల్లి, బండరాయిపాకుల నిర్వాసితులకు తాను అండగా ఉండి పూర్తిస్థాయిలో న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. గురువారం రేవల్లి మండలంలోని బండరాయిపాకుల గ్రామంలో ఐమాక్స్ లైట్ల ప్రారంభోత్సవం, హాస్పిటల్ భూమి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే మేఘారెడ్డి పాల్గొని మాట్లాడారు. కొంకలపల్లి ఆర్ అండ్ ఆర్ ఇల్లు నిర్మించుకున్న 331 లబ్ధిదారులకు ఇండ్ల స్థలాల పంపిణీ చేస్తున్నామని ఇంకా 23 పెండింగ్లో ఉన్నాయన్నారు. గతంలో ఆర్ అండ్ ఆర్ కమిటీలో బయట వ్యక్తులు ఉండేవారని వారిని మార్చి మీ ఇంటి సభ్యులనే కమిటీ మెంబర్లుగా ఉంచామని తెలిపారు. గత పాలకులు 10 సంవత్సరాల కాలంలో చేయలేని పనులు మేము అధికారంలోకి వచ్చిన వెంటనే దాదాపు ఒక కోటి 80 లక్షలతో అభివృద్ధి చేశామని తెలిపారు. ఇవే కాకుండా నూతన గ్రామాలలో రోడ్స్ విద్యుత్ పనులు అన్ని ఒక్కొక్కటిగా చేస్తున్నామని తెలిపారు. అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే రేవల్లి మండలానికి రోడ్ల నిర్మాణం కోసం 14 కోట్ల నిధులు మంజూరు చేశామని వీటితో పాటు రేవెల్లి ఏదుల రోడ్డు, తీగలపల్లి, నాగపూర్ రోడ్డు రేవెల్లి, ఏదుల రోడ్డు తీగలపల్లి నాగపూర్ రోడ్డు 31 కోట్లు టెండర్లు కూడా వేసామని తెలిపారు. వచ్చే నెలలో రేవెల్లి మండలానికి తహసిల్దార్ కార్యాలయం నిర్మాణం మొదలు పెడతామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిచే ప్రారంభిస్తామని తెలిపారు. ప్రభుత్వ పథకాలు అందని వారు ఎవరైనా ఉంటే నేడు గ్రామానికే ఎంపీడీవో వస్తారని మీ సమస్యలను పరిష్కరిస్తారని ఏవైనా సమస్యలుంటే 15, 20 రోజుల్లో పరిష్కరిస్తారని కొంకలపల్లి గ్రామస్తులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం, ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవీందర్ రెడ్డి, ఎమ్మార్వో లక్ష్మీదేవి, ఎంపీడీవో విజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి మండల ఇన్చార్జ్ సత్య శీలా రెడ్డి, రేవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాడల పర్వతాలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# నంది కంది గ్రామంలో డా" బి. ఆర్. అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ

ఫోకస్ న్యూస్ సంగారెడ్డి జిల్లా( స్టేట్ కోఆర్డినేటర్ బామిని రఘుపతి) మార్చ్ 20

సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలంలోని నంది కంది గ్రామంలో బడుగు బలహీన వర్గాల మార్గదర్శకులు భారత రాజ్యాంగ నిర్మాత ప్రపంచ విజ్ఞాన ప్రదాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ చేయడం జరిగింది.

ఈ కార్యక్రమానికి అంబేద్కర్ వారసులైన విద్యార్థి యువజన ఉద్యోగ ఉపాధ్యాయ మహిళా మేధావులు కవులు కళాకారులు, వరుణ్ కుమార్ సమాంతర ఎడిటర్ జాతీయ కోఆర్డినేటర్ ఆఫ్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం యాదయ్య ఆల్ ఇండియా సమత సైనిక్ దళ్, సిద్ధార్థ చౌదరి బ్లూ క్రాఫ్ట్ ప్రైవేట్ లిమిటెడ్, వీర ప్రజ్వలీత్ గౌడ్, నంది కంది గ్రామ మాజీ సర్పంచ్, మాజీ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ కుందన రాజు, ఎస్ వరుణ్ కుమార్, యాదయ్య, సి హెచ్ గోపాల్, ప్రకాష్ రాథోడ్, పి దుర్గాప్రసాద్, కొండాపురం జగన్, పి రామారావు, ముప్పారం ప్రకాశం, నందకిషోర్, ఎం అనంతయ్య సార్ నంది కంది గ్రామవాసులు ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# అచ్చంపేట ప్రజలు ఆందోళన చందొద్దని ప్రకటన చేసిన ఎమ్మెల్యే వంశీకృష్ణ

అచ్చంపేట నియోజకవర్గం నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్ మార్చి 20

అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ గత కొన్ని రోజుల క్రితం హైదరాబాదులో గుండె శాస్త్ర చికిత్స చేయించుకోవడం జరిగింది ఈ సందర్భంగా గురువారం రోజున వీడియో ద్వారా ఒక ప్రకటన చేస్తూ అచ్చంపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అభిమానులకు మరియు ఇతర నాయకులందరికీ తెలియజేయడమేమని దేవుడి దయ మీ అందరి ఆశీస్సులు ప్రేమాభిమానాలతో ఎవరు కూడా ఆందోళన చెందొద్దని త్వరలో మీ ముందు మీ అందరిని కలవడం జరుగుతుందని ప్రజా జీవితంలో ప్రజలందరికీ అందుబాటులో ఉంటానని తెలియజేయడం జరిగినది.

# గ్రేటర్ హైదరాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షుడు కత్తుల సుదర్శన్ ప్రధాన కార్యదర్శి కాలేపల్లి రాజు సన్మానం



ఫోకస్ న్యూస్ సికింద్రాబాద్ ( స్టేట్ కోఆర్డినేటర్ భామిని రఘుపతి ) మార్చి 20

గ్రేటర్ వారాసిగుడ పద్మశాలి సంఘం కోశాధికారి గోలి జనార్ధన్, శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి సంఘం అధ్యక్షుడు వల్లపు క్రిష్ణమూర్తి, సంయుక్తంగా వారాసిగుడ కార్యాలయం లో గ్రేటర్ హైదరాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షుడు కత్తుల సుదర్శన్, ప్రధాన కార్యదర్శి కల్లెపల్లి రాజు ను సన్మానించారు.

గ్రేటర్ వారాసిగుడ పద్మశాలి సంఘం అధ్యక్షుడు బొమ్మ నరేంద్ర మాట్లాడుతూ మొన్నటి 18వ అఖిల భారత పద్మశాలి సంఘం 9వ తెలంగాణ పద్మశాలి సంఘం సంయుక్తంగా మహాసభలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు, మేం మా బౌద్ధ నగర్ డివిజన్ నుంచి 200మందిని తీసుకుని పోవడం జరిగింది, ప్రోగ్రాం లో పాల్గొని విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు, ప్రధాన కార్యదర్శి కాలపల్లి రాజు మాట్లాడుతూ ఐక్యతకు నిదర్శనమే బుద్ధ నగర్ డివిజన్ పరిధిలోని పద్మశాలి సంఘాలు మా గ్రేటర్ హైదరాబాద్ పద్మశాలి సంఘంలో మహిళలకు రాజకీయ శిక్షణ తరగతులు పెడతామని తెలియపరిచారు. ఈ యొక్క కార్యక్రమంలో డాక్టర్ చిక్క దేవదాస్, వారసిగూడ పద్మశాలి సంఘం అధ్యక్షులు బొమ్మ నరేందర్, కడియాల బలరాం, గోలి జనార్ధన్, అంబర్ నగర్ పద్మశాలి సంఘం అధ్యక్షులు వల్లపు కృష్ణమూర్తి, అశోక్ నగర్ పద్మశాలి సంఘం కార్యదర్శులు మంద మురళి, మంద వెంకటస్వామి, చెరుకుపల్లి శ్రీకాంత్, మహిళా నాయకులు దూసలక్ష్మి, బల్ల గీత, కూరపాటి సునీత, బొమ్మ శ్రీధర్, పిండం సంతోష్, కైరం కొండ నాగరాజు, పెండెం జగదీష్, ఖ్యాతం రవి, గోలి శివ, గోలి మధు, చింతగింది సుధాకర్ అమాంచ మార్కండేయ, ఉండేటి వెంకటేశం, అంక మురళి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బంజారాల హెూలీ సంబరాలు..

అచ్చంపేట నియోజకవర్గం నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్ మార్చి 20



నాగర్ కర్నూల్ జిల్లా పదర మండలం చిట్లం కుంట గ్రామంలో బంజారాల హెూలీ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరుగుతున్నాయి. చిట్లం కుంట గ్రామంలో మొదటి రోజు వేడుకలు ఘనంగా జరిగాయి బంజారాల సంప్రదాయం ప్రకారం గ్రామస్తులందరూ కలిసి పెద్దలందరి నిర్ణయం ప్రకారం ఇద్దరు గెరియా (మోటో గేరియా నానిక్యా గేరియా). నియమించి దాంట్ కడతారు ఆ రోజు నుండి సుమారు పది పదిహేను రోజులపాటు సాంప్రదాయ పద్ధతుల్లో ఆటపాటలతో నృత్యాలు చేస్తారు. పండుగ ముందు రోజు గ్రామస్తులు అందరూ కలిసి అడవికి వెళ్లి కట్టెలు తెచ్చి పేర్చి ఆటపాటలతో నృత్యాలు చేస్తూ ఉదయాన్నే సూర్యోదయం కాకముందే మంట పెట్టి చుట్టూ ఆట పాటలతో నృత్యాలు చేసి దు%శీ%డ్ దేవులాడుతారు.

# ఆటో కార్మికులకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం

### అసెంబ్లీలో ఆటో కార్మికుల సమస్యలపై నోరు మెదపని సీఎం రేవంత్ రెడ్డి
### ఆటో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వేముల మారయ్య

నేటి ఫోకస్ న్యూస్ ,నాచారం:



కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో కార్మికులకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందని ఆటో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వేముల మారయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో కార్మికుల సమస్యలపై మూడు దఫాలుగా చర్చలు జరిపి కనీసం అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి ఆటో కార్మికుల సమస్యలపై నోరు మెదపలేదని మారయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఆటో కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# బురఖాలు ధరించి దొంగతనానికి పాల్పడ్డ దొంగతనాన్ని చేదించిన అచ్చంపేట పోలీసులు



అచ్చంపేట నియోజకవర్గం నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్ మార్చి 20

నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలోని వెంకటేశ్వర కాలనీలో న్యూ ఎక్సలెంట్ స్కూల్ భవనం లో ఇంకా తను ఎలా 16న బురుకలు ధరించి దొంగతనానికి పాల్పడ్డ ఇద్దరు మహిళలను అశ్విని శ్రావణి దొంగలను అరెస్టు చేసే వారి నుండి 12 తులాల బంగారం నాలుగు తులాల వెండిని రికవరీ చేసినట్లు నాగర్ కర్నూల్ ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునందన్ తెలియజేశారు. అదేవిధంగా దొంగతనము కేసు నమోదు చేసి స్పెషల్ టీం టీం ఏర్పాటు చేసి డిఎస్పి శ్రీనివాసులు మరియు సీఐ రవీందర్ ఎస్సై రమేష్, ఇందిరమ్మ ఆధ్వర్యంలో స్పెషల్ టీం ఫార్మ్ చేసి కేసును చేదించడం జరిగినది. ఈ ఇద్దరు మహిళలు ఉరకాలను కూడా ఆన్లైన్లో కొన్నట్టు నిర్ధారించి తెలియజేశారు.

ఈలో దొంగతనానికి పాల్పడ్డ వస్తువులను రికవరీ చేసి ఇద్దరినీ రిమాండ్ కు తరలించినట్టు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ శ్రీనివాసులు,సిఐ రవీందర్,ఎస్సై రమేష్ ఇందిరమ్మలు ఇతర పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# షార్ట్ ఆర్ట్ ఎంసెట్ కోచింగ్ భవిత జూనియర్ కళాశాలలో ప్రారంభం

ఫోకస్ న్యూస్ సంగారెడ్డి జిల్లా( స్టేట్ కోఆర్డినేటర్ బామిని రఘుపతి) మార్చ్ 20




సంగారెడ్డి జిల్లా సదాశివపేట్ పట్టణంలో భవిత లో షార్ట్ టర్మ్ ఎంసెట్ కోచింగ్ స్థానిక సదాశివపేట పట్టణంలోని భవిత జూనియర్ కళాశాలలో సదాశివపేట పట్టణ పరిసర ప్రాంతాల ఇంటర్మీడియట్ సెకండియర్ సైన్స్ విద్యార్థుల సౌకర్యార్థం క్లోప్రాసిస్ హైదరాబాదు వారి సౌజన్యంతో ఎంసెట్ సాధారణ ఫీజుతో పట్టణంలోని మొదటిసారి ఎంసెట్ షార్ట్ టైం కోచింగ్ ప్రారంభిస్తున్నట్లు కళాశాల కరస్పాండెంట్ ప్రిన్సిపాల్ బాలరాజ్ తెలియజేశారు. మార్చ్ 24 మరియు 25 తేదీలలో విద్యార్థులందరికీ ఉచిత డెమో తరగతులు నిర్వహిస్తున్నాం కావున అందరూ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేస్తున్నాం. ఈ సందర్భంగా షార్ట్ టైమ్ కోచింగ్ కి సంబంధించిన కరపత్రికను విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ సాధన డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రవి గారు కళాశాల డైరెక్టర్ మధుకర్ రెడ్డి రాజు అధ్యాపకులు మల్లేశం నీలోత్పల్ రెడ్డి పాల్గొన్నారు. మిగతా వివరాలకు ఈ క్రింది నెంబర్లకు సాంప్రదించాల్సిందిగా సూచించారు. 9949667870, 7382306884, 9849147557, 9963868984, 9492028331

# వరుస సినిమాలతో దూసుకెళ్తోన్న మీనాక్షి చౌదరి..





మీనాక్షి చౌదరి.. సుశాంత్ 'ఇచ్చట వాహనములు నిలుపరాదు' మూవీతో టాలీవుడ్‌ను పలకరించిన ఈ ముద్దుగుమ్మ.. ఆ తర్వాత మాస్ మహారాజా రవితేజ హీరోగా చేసిన 'ఖిలాడీ'లో నటించి మెప్పించింది. మాస్ పాటకు స్టెప్పులేసి అదరహో అనిపించింది.హాట్ హాట్ అందాలతో కుర్రాళ్లను గిలిగింతలు పెట్టింది. మీనాక్షి చౌదరి. సుశాంత్ 'ఇచ్చట వాహనములు నిలుపరాదు' మూవీతో టాలీవుడ్‌ను పలకరించిన ఈ ముద్దుగుమ్మ.. ఆ తర్వాత మాస్ మహారాజా రవితేజ హీరోగా చేసిన 'ఖిలాడీ'లో నటించి మెప్పించింది. మాస్ పాటకు స్టెప్పులేసి అదరహో అనిపించింది. హాట్ హాట్ అందాలతో కుర్రాళ్లను గిలిగింతలు పెట్టింది. ఆ తర్వాత అడివి శేష్ సరసన 'హిట్-2'లో చేసింది. కెరీర్ బిగినింగ్ లో కాస్త స్లోగా సినిమాలు చేసిన ఈ ముద్దుగుమ్మ ఇప్పుడు వరుస సినిమాలతో దూసుకుపోతుంది. కెరీర్ స్టార్టింగ్ లోనే సూపర్ స్టార్ మహేష్ బాబు సినిమాలో నటించే అవకాశం అందుకుంది. మహేష్ బాబు నటించిన గుంటూరు కారంలో నటించి మెప్పించింది. ఇవి కాక రీసెంట్ గా విశ్వక్ సేన్, వరుణ్ తేజ్, దుల్కర్ సల్మాన్ హీరోలు సినిమాల్లో నటించి మెప్పించింది. రీసెంట్ సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో భారీ హిట్ అందుకుంది. అలాగే కొన్ని తెలుగు సినిమాలను ఓకే చేసింది.  ఇక సోషల్ మీడియా ఈ బ్యూటీ పంచుకునే ఫోటోలు కుర్రాళ్లను తెగ కవ్విస్తున్నాయి. ఇలాంటి లవర్ మనకు రావాలి అంటూ కామెంట్స్ చేస్తున్నారు నెటిజన్స్. తన అందంతో అంతలా నెటిజన్స్ ను ఆకట్టుకుంటుంది ఈ చిన్నది.

# స్టార్ హీరోతో ప్రేమలో పడ్డ నిధి అగర్వాల్



సినిమా ఇండస్ట్రీలో చాలా మంది పెళ్లి చేసుకొని కొత్త జీవితాలను ప్రారంభిస్తున్నారు. అలాగే కొంతమంది లవ్ ఎఫర్స్ తో వార్తల్లో నిలుస్తున్నారు. చాలా మంది ముద్దుగుమ్మలు ప్రేమలో తేలిపోతున్నారు. కొంతమంది బిజినెస్ మ్యాన్స్‌తో ప్రేమాయణం సాగిస్తుంటే మరికొంతమంది మాత్రంతోటి నటులతో ప్రేమలో తేలిపోతున్నారు. అలాగే ఇప్పుడు ఓ క్రేజీ బ్యూటీ స్టార్ హీరోతో ప్రేమలో పడ్డట్టు వార్తలు వినిపిస్తున్నాయి. ఇప్పుడిప్పుడే ఇండస్ట్రీలో స్టార్ డమ్ అందుకుంటున్న ఈ బ్యూటీ.. అప్పుడే హీరోతో ప్రేమలో పడటంతో అది కూడా ఓ సీనియర్ హీరోతో ప్రేమాయణం సాగించడంతో అభిమానులు కాస్త నిరాశ వ్యక్తం చేస్తున్నారు. అమ్మడి కెరీర్ ఖతమ్ అవుతుందని కొందరు నెటిజన్స్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంతకూ ఆ యంగ్ బ్యూటీ ఎవరు.? ఆమె ప్రేమించిన సీనియర్ హీరో ఎవరు.? అనేది చూద్దాం. తెలుగులో ఎంతో మంది హాట్ బ్యూటీలు ఉన్నారు. ప్రస్తుతం దూసుకుపోతున్న యంగ్ హీరోయిన్స్ వారిలో నిధి అగర్వాల్ ఒకరు. బాలీవుడ్ నుంచి టాలీవుడ్ కు వచ్చింది ఈ వయ్యారి భామ. ఈ ముద్దుగుమ్మ తన అందంతో కుర్రకారును కట్టిపడేసింది. అక్కినేని యంగ్ హీరో నాగ చైతన్య హీరోగా నటించిన సవ్యసాచి సినిమాతో టాలీవుడ్ కు పరిచయం అయ్యింది నిధి. భారీ అంచనాల మధ్య విడుదలైన ఆ సినిమా అంతగా ఆకట్టుకోలేకపోయింది. ఆతర్వాత అక్కినేని అఖిల్ తో మజ్ను అనే సినిమా చేసింది. ఆ సినిమా కూడా నిరాశపరిచింది. దాంతో ఈ బ్యూటీకి ఇక అవకాశాలు రావడం కష్టమే అని అనుకున్నారు అంతా.. ఆతర్వాత డైనమిక్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ తెరకెక్కించిన ఇస్మార్ట్ శంకర్ సినిమాతో హిట్ అందుకుంది. ఇక ఈ సినిమాలో నటనతో పాటు గ్లామర్ పరంగాను ఆకట్టుకుంది. డబుల్ ఇస్మార్ట్ సినిమాలో నిధి అందాలకు కుర్రకారు ఫిదా అయ్యారు. ఈ సినిమా హిట్ అయినా కూడా నిధికి అంతగా ఆఫర్స్ రాలేదు. మహేష్ బాబు ఫ్యామిలీ నుంచి వచ్చిన హీరో అశోక్ గల్లా నటించిన హీరో అనే సినిమా చేసింది. ఇక ఇప్పుడు ఈ భామ వరుసగా రెండు భారీ సినిమాలు చేస్తోంది. కెరీర్ ఖతం అయ్యింది అని అనుకునేలోగా ఇద్దరూ బడా స్టార్స్ సినిమాలో ఛాన్స్ అందుకుంది. నిధి అగర్వాల్ ప్రస్తుతం పవన్ కళ్యాణ్ హీరోగా నటిస్తున్న హరిహరవీరమల్లు సినిమాలో హీరోయిన్ గా చేస్తోంది. అలాగే ప్రభాస్ మారుతి దర్శకత్వంలో వస్తున్న రాజా సాబ్ సినిమాలోనూ నటిస్తుంది.  అయితే నిధి అగర్వాల్ తమిళ్ హీరో శింబుతో ప్రేమలో పడిందని ఆమధ్య వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. అప్పట్లో నిధి ఆ రూమర్స్ ను కొట్టిపారేసింది. ఇప్పుడు మరోసారి నిధి శింబు ప్రేమాయణం గురించి గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇటీవలే టి నగర్‌లోని శింబు ఇంటికి మకాం మార్చినట్టు సమాచారం. ప్రస్తుతం ఇరు కుటుంబాలను ఒప్పించే పనిలో ఉన్నారట. త్వరలోనే వీరి పెళ్ళికి గ్రీన్ సిగ్నల్ వచ్చే అవకాశం ఉందని అంటున్నారు.





# ఆ సినిమా.. ఇంకా బలంగా ఉంటే చేస్తా..

## - షాలినీ పాండే..



'అర్జున్‌రెడ్డి' సినిమాలో కథానాయిక షాలినీ పాండే పోషించిన 'ప్రీతి' పాత్రను ఇష్టపడని ప్రేక్షకుడు ఉండడు. ఓ విధంగా ఆ సినిమా విజయంలో ఆ పాత్ర ప్రభావం చాలా ఉంది. ఆ తర్వాత మళ్లీ ఆ స్థాయి పాత్ర షాలినీకి రాలేదనే చెప్పాలి. అయి తే.. రీసెంట్‌గా ఆమె 'డబ్బా కార్టెల్' వెబ్‌సిరీస్‌లో నటించారు. ఆ సిరీస్ ఓటీటీలో పెద్ద హిట్. అందులో బలమైన మహిళగా కనిపించి, ప్రశంసలందుకుంటున్నది షాలినీ పాండే. ఈ సందర్భంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో 'మరోసారి 'అర్జున్ రెడ్డి' లాంటి సినిమాలో ప్రీతి తరహా పాత్ర చేయాల్సివస్తే చేస్తారా?' అని ఓ విలేకరి అడగ్గా.. 'నేను కెరీర్ ప్రారంభించిన తొలినాళ్లలో చేసిన సినిమా అది. ఇప్పుడు ఆ పాత్ర గురించి ఆలోచిస్తే అమాయకంగా అనిపిస్తుంది. ఆ పాత్రను ఇంకాస్త బలంగా రాయొచ్చేమో అనుకుంటున్నా. మరోసారి ఆ తరహా పాత్ర వస్తే చేయనని చెప్పను కానీ.. దర్శకుడితో మాట్లాడి కొన్ని మార్పులు చేయించుకొని అప్పుడు చేస్తా. అంతేకాదు, అప్పటికంటే ఇప్పుడు నటిగా పరిణితి చెందాను కాబట్టి ఇంకాస్త భిన్నంగా చేయడానికి ప్రయత్నిస్తా.' అంటూ చెప్పుకొచ్చింది షాలినీ పాండే.